ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం

# అభివృద్ధి చేశాం..ఓట్లు అడుగుతున్నాం

**పురోగతి ప్రస్థానంలో సికింద్రాబాద్‌ను నడిపాం ● ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 28 : ప్రజలను ఓట్లడిగే హక్కు ఒక్క బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. శనివారం తార్నాక డివిజన్‌లోని ఇసుకబావి, వినోభానగర్, నఫీజ్ గార్డెన్, ఆర్యనగర్, లక్ష్మీనగర్, లాలాపేట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ మోతెశ్రీలతాశోభన్ రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుకు ప్రజలు నీరాజనాలు పలికారు. కొన్ని బస్తీ, కాలనీల ప్రజలు స్వచ్ఛందంగా పద్మారావును కలిసి తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే అని స్పష్టం చేశారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. 50 సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం తొమ్మిదేళ్లలోనే చేశామని ఆయన తెలిపారు. గత పాలకులు విస్మరించిన సమస్యలను తాము ప్రత్యేక చొరవతో పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, రాసూరి సునీత, శైలజ, బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఆలకుంట హరి, నాయకులు కిశోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ గౌడ్, త్రినేత్ర గౌడ్, కరాటే రాజు, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రజలకు నమస్కారం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు గౌడ్



వృద్ధురాలిని ఆత్మీయంగా పలకరిస్తున్న పద్మారావు గౌడ్



పద్మారావుకు మంగళహారతులు ఇస్తున్న మహిళలు



లాలాపేటలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఉపమేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి



అన్నా...బాగున్నావా! ఆత్మీయంగా పలకరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ.... వృద్ధుడితో మాట్లాడుతున్న పద్మారావు గౌడ్





ప్రచారంలో భాగంగా కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులతో ఉత్సాహంగా గడుపుతున్న పద్మారావు



ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డిలు

## నేడు మెట్టుగూడలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం

అడ్డగుట్ట, అక్టోబర్ 28 : డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదివారం మెట్టుగూడ డివిజన్‌లో ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించనున్నట్లు స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటలకు మెట్టుగూడ స్కైలాబ్ హోటల్ నుంచి ప్రచారం ప్రారంభమవుతుందని, కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## వడ్డెరులను రాజకీయంగా గుర్తించాలి

అడ్డగుట్ట, అక్టోబర్ 28 : వడ్డెరులను అన్నిపార్టీలు సామాజికంగా, రాజకీయంగా గుర్తించాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గోగుల స్వామి అన్నారు. శనివారం తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీలు వడ్డెరులను ఓటర్లుగా మాత్రమే గుర్తించాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే బీసీలకు నాయ్యం జరిగిందని ఆయన తెలిపారు. కావున వడ్డెరులను రాజకీయాల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు.

**● పద్మారావు ప్రచార చిత్రాలు**



పద్మారావు గౌడ్‌ను శాలువాతో సత్కరిస్తున్న మహిళ



పార్టీ మహిళలతో కలిసి ప్రచారాన్ని నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి

## తృణధాన్యాలతో ఆరోగ్యానికి రక్ష

**డాక్టర్ అనిల కుమారి**

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 28: తృణధాన్యాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల కుమారి అన్నారు. ప్రతి ఒక్కరూ తృణ ధాన్యాలను తమ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. 78వ ఐక్యరాజ్యసమితి దినోత్సవ వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఓయూ ప్రధాన గ్రంథాలయం, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) సంయుక్తంగా హెచ్‌సీడీసీ ఈ క్లాస్ రూమ్‌లో వేడుకలను నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి దినోత్సవ సంవత్సరం థీమ్ అయిన 'ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్' అనే అంశంపై డాక్టర్ అనిల కుమారి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణలో తృణధాన్యాలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. తృణధాన్యాలను క్రమం తప్పక తీసుకునే వారు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉండబోవన్నారు. ఇప్పుడిప్పుడే తృణధాన్యాలపై ప్రజల్లో అవగాహన కలుగుతోందని అభిప్రాయపడ్డారు.

తృణధాన్యాలతో ప్రయోజనాలను ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకలకు ముందు ఓయూ లైబ్రెరీలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఏఎస్ చక్రవర్తి, అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ ఎస్. యాదగిరి, హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, లైబ్రేరీ సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.